# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 200, ఫైర్ ఫాక్స్. బీ.ఏ. 22031.

## **రాజ్యములను పరిపాలించుట** Ruling the natians (part 1 of 2)

జాయిసీ మోరీస్

By Joyce Morris 30/11/2007

చాలా సంవత్సరముల నుండి దేవుని రాజ్య వర్తమానములను మీరు వింటూ ఉన్నారు, మీలో కొందరు ఇప్పుడే దానిలో ప్రవేశించారు. యేసు- దేవునిరాజ్య వర్తమానములను వివరించుటకు వచ్చియున్నారు. మత్తయి 13:34,35 నందు ఒక మనుష్యుడు తన దాసులకు అధికారమిచ్చి, ప్రతివానికి వానివాని పని నియమించి- మెలకువగా నుండుమని ద్వారపాలకునికి ఆజ్ఞాపించి, ఇల్లు విడిచి దూరాంతరము పోయినట్లే (ఆ కాలము ఉండును).

35వ వచనంలో **"ఇంటి యజమానుడు ప్రొద్దు గ్రుంకి వచ్చునో, కోడి కూయునపుడు వచ్చునో, తెల్లవారునపుడు వచ్చునో, ఎప్పుడు వచ్చునో మీకు తెలియదు"** అలాగే మార్కు 4:9-11 నందు **"వినుటకు చెవులుగలవాడు వినునుగాక"** అని చెప్పెను. **ఆయన ఒంటరిగా ఉన్నప్పుడు పండ్రెండుమంది శిష్యులతో కూడ ఆయన చుట్టూ ఉన్నవారు ఆ ఉపమానమును గూర్చి ఆయనను అడిగిరి. అందు కాయన-దేవుని రాజ్య మర్మము (తెలుసుకొనుట) మాకు అను గ్రహింపబడి యున్నది. వెలుపల నుండి వారు ఒకవేళ దేవుని వైపు తిరిగి పాపక్షమాపణ పొందుదురని ,వారు చూచుటకైతే చూచియు కనుగొనకయు వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుటకును అన్నియు ఉపమాన రీతిగా వారికి బోధించబ డుచున్నదని వారితో చెప్పెను.** దేవుని ఆత్మ చెప్పే సంగతులను చెవులు గలవాడు వినునుగాక, చాలా సంవత్సరములనుండి దేవుడు తన రాజ్య వర్తమానమును బయలు పర్చుచూ ఉండిననూ దేవుని రాజ్య మర్మము ఇప్పటికే బయలు పరచబడినది.

దేవుని రాజ్యమును గూర్చిన అవగాహన నీకు కలుగుచున్న కొలది నీ జ్ఞానము విశాలపరచబడును. యేసు చెప్పిన మర్మము అటువంటిదే. అది మారలేదు. అది మారదుగాని దానిని గూర్చిన అవగాహన మరియు జ్ఞానమును దేవుడు మనకు ఇచ్చుచున్న కొలది దాని పరిధి విశాలమగును. నీ మనస్సును విశాలపరచు కొనుటకు దేవుడే కారకుడుగా ఉన్నాడు. చీకటినుండి వెలుగును కూడా ఆయన వేరుపరచు చున్నాడు.

ఆదికాండ గ్రంధమును అధ్యయమును చేయుచున్నాము. **ఆదికాండంలో జరిగిన దానిని అర్ధం చేసుకొనగల్గినట్లయితే నీలో జరుగుతున్న వాటిని కూడా నీవు అర్ధం చేసుకొనగలవు.**

నీ భూమి మీద దేవుడు సంచరించుచున్నాడు. మనము దేవునిని ఎరుగకు మునుపు మనమందరము ఈ లోక మర్యాద చొప్పున నడిచియుంటిమి. ఈ భూమి మీద ఉన్న స్థితిని బట్టి మన జీవితం నిరాకారంగానూ, శూన్య ముగానూ ఉండెను. ఇక్కడ దేవుడు చెప్పే భూమి ఏమిటనగా నీ మనస్సు, నీఅవగాహన అనే నీళ్ళ మీద అల్లాడుట ప్రారంభించే వరకు నీ మనస్సు దేవుని జ్ఞానమును గూర్చి శూన్యంగానూ, నిరాకారంగానూ ఉండును. ఆయన వాక్యము ద్వారాను మరియు ఆత్మ ద్వారానూ ,ఆయన వెలుగు ద్వారాను మరియు సత్యము ద్వారాను, నీ మనస్సు అనే భూమిపై అల్లాడుచుండెను. నీ మనస్సు నందు కూడిన చీకటిని ఆయన పారద్రోలుట ఆరంభించెను. నీమనస్సులో ఈ కార్యము జరిగినప్పుడు మొదటిసారిగా నీవు పాపివని మరియు నీకు ఆయన అవసరత ఉన్నదని గ్రహించెదవు.

నీమనస్సు అనే భూమి మీద ఆయన సంచారం చేయుట మొదలు పెట్టినప్పుడు ఆయనలేని నీ జీవితము ఎంత శూన్యముగాను, నిరాకారము గాను ఉండినదో గ్రహించెదవు. ఆయనలో నీవు యేమైయున్నావు అనే సత్యాన్ని నీవు పూర్తిగా తెలుసుకొనే వరకు ప్రభువు నీ నమస్సు అనే భూమిపై సంచారము చేస్తూనే ఉంటాడు.

నీవు సంపూర్తిగా సత్యమునకు పురికొల్పబడినప్పుడు క్రీస్తులో నీవు ఎవరవు అనేది తెలుసుకుంటావు, కారణం నీవు ఆయన స్వరూపంలోను, ఆయన పోలిక చొప్పున నిర్మిం చబడ్డావు గనుక, ఈలోక సంబం ధమైన మనస్సు, స్వచిత్తము, ఉద్రేకాలు మరియు కోరికలు కలిగిన పూర్వపు ఆదాము స్వభావముతో మనము గుర్తింపబడకుండుటకు కారణం దేవుడు ఆయన ఆత్మను తిరిగి చేర్చియున్నాడు. పంచేం ద్రియ ముల వల్ల కలిగే అనుభూతులపై మనస్సు పెట్టనవసరం లేని స్థలమునకు ఆయన నిన్ను తీసుకొని వచ్చుచున్నాడు.

మనకు ఉన్న సమస్యను (దేవుడు మనస్సు అనే భుమిపై సంచరిం చకముందు) ఇప్పుడు కూడా అనేకమైన సందర్భములలో కలిగియుండి, దేవుడు మనకు ఇచ్చిన ఆత్మ ఆధీనము నుండి బయటకు వచ్చి పంచేంద్రియముల ద్వారాను. ఈలోక సంబంధమైన మనస్సు మరియు దృశ్యముల ద్వారాను మనలను మనము చూచుకొను చున్నాము. అలాగున మనము చేసినపుడు మన స్థాయి నుండి దిగజారి దిగులుతో మన నిజస్థాయిని చూడలేని స్థితిలో ఉంటాము. బాహ్యాదృశ్యములపై ఆధారపడకూడని దినము, మరియు సమయము సమీపించినది అనే విషయాన్ని మనము గ్రహించాలని దేవుడు కోరుచున్నాడు. దేవుని వాక్యము మీద మరియు ఆయన ఆత్మమీద ఆధారపడవలసిన సమయము ఇదియే. ఎందుకనగా మనము ఆయన వాక్యముగా, ఆయన ఆత్మగా మారవలసి ఉంది.

దేవుని వాక్యం ఎన్నడూ తీసివేయబడదు. దేవుని వాక్యం స్థిరంగా ఉండుటకు కారణం దేవుడు మనలను ఆయన వాక్యంగా మార్చుటయే. భూమి పునాదులు వేయబడకమునుపే అది మన తండ్రి ప్రణాళిక. దేవుడు మన మనస్సులను మార్చుచున్నాడు. మనము ఓటమిని ఎరుగని విశ్వాసులమని అర్థం చేసుకొనుటకు మనలను సజీవయా గముగా ఆయనకు సమర్పించుకొని మన ఆలోచనలను మార్చుటకు ఆయనను అనుమతించవలెను. మనము ఓడిపోయిన వారము కాదు, నిరుత్సాహంలో ఉన్న వ్యక్తులము కాదుగాని **దేవుని కుమారుని యందు విశ్వాసము ద్వారా ఈ భూమిపై నడచుచున్న నూతన వ్యక్తులము అని, మన సామర్థ్యముపై ఆదారపడకుం డుటకు కారణం మనలో నున్న క్రీస్తుపై ఆధారపడుట నేర్చుకొనుటయే.** కొంత కాలము తరవాత, దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మద్వారా మనము దేవుని ఆత్మయై యున్నాము అనే విషయాన్ని గ్రహించడం మొదలుపెడతాము. మనము భూమిమీద క్రీస్తు అయి ఉన్నాము. మనము మన సొత్తు కాదుగాని, ఆయన చేత అభిషేకించబడి ఆయనచే ఈ భూమిమీద దేవుని ఉద్ధేశ్యమును నెరవేర్చుటకు ఉంచ బడియున్నాము. దేవుడు ఆయన ప్రణాళికను మానవుని కొరకు ప్రకటించిన ఆదికాండమునకు అక్షరాలా మనలను తీసుకొని వెళ్లుచున్నాడు. **<u>"దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము"</u>** (ఆదికాండము 1:26). దేవుడు మనలను తిరిగి ఆత్మస్వరూపులుగా చేయాలని అనగా ఆత్మీయ వ్యక్తిగా ఉండాలని దేవుడు కోరుచు న్నాడు. కొన్ని సందర్భాలలో నీవు నిరుత్సాహపడటానికి కారణం, క్రీస్తు మనస్సు కలిగి విశ్వాసముతో చూడటానికి బదులుగా నీవు ఈ లోకసంబంధమైన మనస్సు కలిగి పంచేంద్రియముల ద్వారా సమ స్తమును చూచుటయే.

ప్రతి సారి ఒక ఆలోచన వచ్చి నీ మనస్సును మార్చుటకు ప్ర యత్నించును. మనలో ఉన్నది ఏదో అటువంటి ఆలోచనను పురిగొల్పుట

వలన ఇది జరుగుచున్నది. నేను దేవుని సహాయమును గూర్చి అడిగినపుడు, అటువంటి ఆలోచనలు గల మనస్సు నుండి బయటపడి జయమును పొందుటకు సామర్థ్యమును దేవుడు కలుగ చేస్తాడు అనే విషయాన్ని నేను నేర్చుకున్నాను. ఈ విధముగా చేయుట వలన అపజయము మరియు నిరుత్సాహము గాక విజయ మార్గమున నడవగలుగు చున్నాను.

"మంచి విత్తనము" ద్వారా దేవుడు మన జీవితాలలో మార్పును తీసుకొనివస్తూ మన మనస్సు అనే భూమి మీద ప్రకాశించు చున్నాడు. వారం వెంబడి వారము మనకు ఆయన వాక్కును ఇస్తున్నాడు మరియు ఆ వర్తమానముల టేపులను తీసుకొని వినుట చాల ప్రాముఖ్యము. దేవుని వాక్యము మీ జీవితములో ఒక భాగమైయుండాలి. దేవుని వాక్యము హృదయములో నాటుకొనే వరకు ఆ వర్తమానములను మరలా మరలా వినాలి. ప్రసంగి 11:1 **''నీ ఆహారమును నీళ్ళ మీద వేయుము**... ఆహారము (దేవుని వాక్యము మరియు ఆత్మ) ను దేవుని ద్వారా నీ అవగాహన అనే నీళ్ళమీద వేయుము. ఆయన తన ఆహారమును నీ అవగాహన అనే నీళ్ళ మీద వేసినపుడు, అది (ఆహారము/వాక్యము మరియు ఆత్మ) నీ మనస్సు యొక్క లోతులకు వెళ్లి ఆయన వలె ఉండని ప్రతి దానిని దహించివేయును. నీ మనస్సు దేవుని వాక్యము చేత దహించి వేయబడుచున్నప్పుడు మరియు నీ మనస్సును ప్రభువు మనస్సుగా మార్పు చేయుటకు ప్రభువును అనుమతించినపుడు ఆయన వెలుగును చీకటినుండి వేరుచేయును కారణం చీకటి అనగా అజ్ఞానము.

నీ మనస్సులో మార్పు చెందవలసిన భాగములు ఉన్నప్పటికీ, నీవు వాటిని కనిపెట్టలేని స్థితిలో ఉండవచ్చు. నీవు గ్రహించినా గ్రహించక పోయినా నీ మనస్సులో ఉన్నది ప్రభువుకు తెలియును హెబ్రీ 4:12 ఎందుకనగా **దేవుని వాక్యము సజీవమై బలముగలదై, రెండంచులగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా యుండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.** ఒక వేళ నీ హృదయములో దేవుడు దృష్టించవలసిన భాగములు ఇంకనూ ఉన్ననూ ఆయన తన కాంతిని వాటిలో ప్రకాశింపజేసి నీలో ఉన్న ఆయన వెలుగు నుండి చేకటిని వేరుచేయును.

ప్రతి పాపము హృదయ ఆలోచన ద్వారా ప్రారంభమగును మరియు నీ మనస్సులో పాపమును ప్రొత్సహించే ప్రతి భాగము మార్పు చెందవలయును. కళంకమైన, అవిశ్వాసమైన, లోకసంబంధమైన ఆలోచనలుగల స్థలములు నీమనస్సు ఉపభాగాలలో సమాధిచేయబడి ఉన్నందున నీలోఉన్న అటువంటి లోకసంబంధమైన వాటిని, దేవుని స్వరూపము లేనివాటిని పెకిలించుటకు దేవుడు నీ మనస్సు అనే నేలమీద సంచరించవలయును. పైన చెప్పబడిన వాటి మూలాలు ముందు తరములవరకు వ్యాపించవచ్చు. అటువంటి లోకసంబంధమైన క్రియలు ఎక్కడ నుండి వచ్చినను మనకు విశ్రాంతికి బరొసా ఇవ్వబడినది. నీలో ఉన్న లోక సంబంధమైన క్రియల నుండి ఎప్పుడు, ఎలాగు నిన్ను విడింపించాలో అనగా నిన్ను విడుదల చేసి, మరియు నీ మనస్సును ఆయన స్వరూపములోనికి మార్చును. ఆత్మ ఫలాలు/జీవ వృక్షము/ దేవుని స్వభావములో లేని ప్రతి విషయమును, ప్రతి ఆలోచనను, అనగా నీ జీవితానికి మరియు సృష్టికి జీవమును ఇవ్వని ప్రతి దానిని వేళ్లమట్టుకు నరికి అగ్నిలో దహించి వేయును. ఒక వేళ దేవుడు తన వెలుగును నీలో ఉన్న చీకటి స్థలాలపై ప్రకాశింప జేసి అక్కడనున్న పాపము, మరణము యొక్క మూలాలను భహిర్గతము చేయని యెడల అవి మంచి చెడులను, జ్ఞానమును తెలుపు ఫలాలు ఫలించుచునే ఉండును. నీవు ఆఫలాలను అనుభవించినా లేక నీ మనస్సులోని ఆలోచనల వైపునకు ఆకర్షింపబడినట్లయితే అది నీ పట్ల పాపమయి అది నీ శరీర మరియు ఆత్మీయ మరణమునకు దారి తీయును . రోమా 6:23 **"పాపమువలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన**

**యేసు క్రీస్తు నందు నిత్యజీవము"**

పాపము అనేది అనేక రూపములలో ఉంటుంది. అనుమానము, అవిశ్వాసము, ద్వేషము, అసూయ, భయము, మోహము లేక మరోక రూపములో వచ్చును. పాపము ఏరూపములో వచ్చినా ఆపాపము లన్నియు మనస్సులోని అజ్ఞానము (చీకటి) నుండి వచ్చును. భయములోను, అనుమానముతోను మరియు అవిశ్వాసము తోను ఒటమితోను, అసూయ, జగడము లేక శరీర ఆశలతో నడచు చున్నట్లయితే అజ్ఞానములో ఉన్నట్లే.

ఈ కారణము చేత నీలోను నాలోనున్న చీకటిని దేవుడు వేరుపరచు చున్నాడు.నీ మనస్సులో నున్న వాటిని తీసివేసి దానిని శుద్ధి చేయుచున్నాడు. తరతరాలనుండి మనలను ఆటంక పరచుచున్న పాపపు ఆలోచనలు మరియు తలంపులను శుద్ధిచేయుచున్నాడు.మన తరములకు సంబంధించిన వారిని దేవుడు తన అందమైన ప్రణాళికలో వారిలో ఉన్న చీకటిని తొలగించి వెలుగునకు తిరిగి తీసుకుని వచ్చుచున్నాడు. యేవేలు 2:25 లో దేవుడు ఈ విధంగా చెప్పియున్నాడు. **"మీరు కడుపార తిని, తృప్తిపొంది మా కొరకు వింతకార్యములు జరిగించి మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడతలును, గొంగళి పురుగులను, వనరపురుగులను, చీడపురుగులను, అను నా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల ఇత్తును.** చీడ పురుగులు తినివేసిన సంవత్సర పంటను దేవుడు తిరిగి ఇచ్చుచున్నాడు.నీ జీవితంలో ఉన్న ఆనందమును, శాంతిని పాడుచేసే నీ మనస్సులో వచ్చే ఆలోచనలకు చీడపరుగులు సాదృశ్యంగా ఉన్నాయి. దేవుడు మనుష్యులకు ఆ ఆనందమును తిరిగి ఇచ్చుచూ ఆదికాండము 1:26-27 లో ఈ విధంగ చెప్పు చున్నాడు.- **"మన స్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను, పశువులను సమస్త భూమిని , భూమి మీద ప్రాకు ప్రతీ జంతువులను ఏలుదురుగాకని పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుడు తన స్వరూపమందు వారిని సృజించెను. స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను".** మనుష్యులపట్ల దేవుని ప్రణాళిక ఏమిటో మొదటిసారిగా దేవుడు ప్రకటించుచున్నాడు. ఆయన మొదటిగా తన స్వరూపము నందు నరుని చేయుటను గూర్చి చెప్పియున్నాడు.

ఆదికాండము 1:26 లో మనుష్యునిపట్ల దేవుని ప్రణాళికను ప్రకటించుచున్నాడు. 27వ వచనంలో ఆ ప్రణాళిక నెరవేర్పు ప్రక్రియను ప్రారంభించాడు. ఆది 1:27 నందు **"దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను"** అని చెప్పబడి యున్నది. అనగా దేవుడు మొదటి మానవుని ఒక ఆత్మీయ వ్యక్తిగాను, అన్నిటిలో సంపూర్ణుని గాను, పాపము లేనివానిగాను చేసెను. తరువాత ఆది 2:7 నందు మానవుని నిర్మించే ప్రక్రియను దేవుడు ప్రారంభించాడు. **"దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను".** (అనగా దేవుడు ఆత్మీయ లోకము నుండి ఆదామును తీసుకొని మట్టిపాత్రయైన బాహ్య శరీరమునందు ఉంచాడు. మరియు దేవుడు వాని నాసికారంధ్రములలో జీవవాయువును అనగా వాక్యము లేదా దేవుని ఆత్మను ఊదగా నరుడు జీవాత్మ ఆయెను). క్రీస్తు మనస్సు లేదా దేవుని స్వభావము మానవుని ద్వారా ఈ భూమి మీద తెలియచేయ బడినది. అదే ప్రక్రియను దేవుడు ఇప్పటికీ కూడా చేయు చున్నాడు. ఈ భూమిమీద నూతన మానవుని నిర్మాణం సంపూర్తి అయ్యే దినము, ఘడియను గూర్చి తండ్రి మాత్రమే ఎరుగును. ఈ ప్రక్రియకు ఎంత కాలం పడుతుంది అనేది దేవునికి అవసరం లేదు. కారణం ఆయన కాలముచేత పరిధిని నిర్ణయింపబడినవాడు కాదు.

యోహాను 1:14 వచనములో **"ఆ వాక్యము శరీరధారియై మన మధ్యలో నివసించెను''** అని చెప్పబడినది. ఇప్పుడు దేవుడు ఆయన

వాక్యము ద్వారాను, ఆత్మ ద్వారాను మన మనస్సును, మన **శరీరమును** నూతన పరచుచున్నాడు. అనగా మన శరీరమును **ఆయన వాక్కుగా** మార్చుచున్నాడు. ఆది 1:26-28 లో ప్రకటించబడిన దేవుని ప్రణాళికను కార్యరూపమునకు తెచ్చుచున్నాడు. దేవుడు ఇది చేయుచున్నాడా! మనము కాదు, ఆయనే గృహమును కట్టుచున్నాడు. దేవుడు గొప్పపని చేయుచున్నాడు.

ఆది 1వ అధ్యాయములో చెప్పబడిన దానికి నెరవేర్పు యేసుక్రీస్తు. గడిచిన కాలములోను మరియు ప్రస్తుత కాలములోను ఆయనే ప్రథమ పుత్రుడు. యేసువంటి కుమారులందరిలో ఆయనే మొదటి వాడు. **("పురుషునిగాను, స్త్రీనిగాను ఆయన వారిని నిర్మించెను)"** అని వ్రాయబడి యున్నది. **"....నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు"** అని ఆయనే చెప్పగలిగెను. 1యోహాను 3:2నందు **"ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము మనమిక ఏమౌదుమో అది ఇంకా ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని ఎరుగుదుము"**. అటువంటి కుమారులు తమ హృదయమనే నేలపై దేవుడు సంచరించి వారిలో దేవునివలె లేని ప్రతిదానిని తొలగించుటకు అనుమతించుచున్నారు. మరియు ఆయనవలె రూపాంతరము చెంది యుందురు. వారు దేవుని రూపమును సంతరించుకొనుటయేగాక దేవుని స్వభావమును, శక్తిని మరియు అధికారమును కలిగియుందురు. ఈ భూమిపై దేవునివలె సంచరింతురు. ఆరంభము (ఆది) నుండి దేవుడు కోరినటువంటివారుగాను, దేవునిచేత ఆజ్ఞను పొందినవారుగాను ఉండెదరు. వారు ఫలించి, అభివృద్ధి పొంది భూమిని నింపి దానిని స్వాధీనపరచుకొందురు. (అనగా ఈ సృష్టిని దేవుని మాటయొక్క మరియు ఆయన ఆత్మయొక్క అధికారములోనికి తెచ్చుట). మరియు **ఈ భూమిని లోబరచుకొని సముద్రపు చేపలను, ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రతిజీవిని యేలుడని దేవుడు వారితో చెప్పెను.** వారు ఈ భూమిపై క్రీస్తువలె ఈ సృష్టి అంతటిని పరిపాలించి దేవుని ప్రేమ మరియు అధికారము ద్వారా ఈ సృష్టిలోని సమస్తమును సృష్టి పతనమునకు ముందువున్న స్థితికి తెచ్చెదరు.(ఆదికాండము 1:31) యెషయ 46:10 **"నా ఆలోచన నిలుచుననియు, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవువాటిని తెలియ జేయుచున్నాను. పూర్వకాలము నుండి నేనే ఇంకా జరుగని వాటిని తెలియజేయుచున్నాను".**

ఈ సమయంలో నీలోను, నాలోను దేవుడు చేయుచున్న క్రియలను చూచి నేను అత్యానందమును పొందుచున్నాను. మన మనస్సును నూతన పరచుట ద్వారా ఆయన మనలను మొదట సృష్టించిన స్థితిలో ఉండుటకు ఆదికాండమునకు తీసుకొని వెళ్ళుచున్నాడు. ఈ దినమున ఆయన పోలిక, ఆయన స్వరూపముగల వ్యక్తిని దేవుడు సృష్టించుచున్నాడు. దేవుడు ఈ భూమిమీద ఒక నూతన వ్యక్తిని సృష్టించి రూపొందించుచున్నాడు. మరియు నీకు ఇష్టమున్నా లేకపోయినను నీవు ఏర్పరచబడిన లేదా క్రీస్తులో ముందుగానే నిర్ణయింపబడి, క్రీస్తులో భాగమైయున్నావు. నీకు కావలసినవాటి కొరకు నీవు పోరాడవచ్చు. కాని ఆలాగు చేసినచో దేవునిలో భాగముగా పొందవలసిన స్వాస్థ్యమును నీవు పోగొట్టుకునే ప్రమాదమున్నది. నీ ఇష్టమును తండ్రి చిత్తమునకు అప్పగించకుండా ఒక కుమారునిగా తండ్రి నీలో ఒక కార్యము చేయుటకు అనుమతించని యెడల త్వరలోనే నీవు విచారించెదవు. హెబ్రి 12:6-8 **"ప్రభువు తాను ప్రేమించువారిని శిక్షించి, తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును. శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు. దేవుడు కుమారులునుగా మిమ్ములను చూచుచున్నాడు. తండ్రి శిక్షించని కుమారుడెవడు? కుమారులైనవారందరు శిక్షలో పాలుపొం**

**దుచున్నారు. మీరు పొందని యెడల మీరు దుర్బీజులే గాని కుమారులు కారు”.**

మనము అనుకునే దానికంటే ఆలస్యముగా దేవుడు ఒక విషయము గూర్చి చెప్పుచున్నాడు. ఇప్పుడు నీవు పట్టుదల కలిగి దేవుడు నీలో కార్యము చేయుటకు అనుమతించని యెడల మొదటి పునరుత్థానములో పాలి భాగస్తులు కాని వారు వెయ్యి సంవత్సరములు కనిపెట్ట వలసిన రీతిగా నీవు కనిపెట్టవలసి యుండును.

ప్రకటన 20:6 **“ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును, పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారము లేదు. వీరు దేవునికిని, క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడా వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు’’.** అటువంటి వ్యక్తి ఆశీర్వదించబడినవాడుగా ఉండుటకు కారణం అతను దేవుని స్వరూపములోనికి మార్చబడి ఆయనతో వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయును.

ఈ దినమున కొంతమంది వ్యక్తుల కోరికలను, ఉద్రేకాలను ఆయన వధించబోవుచున్నాడు. ఇక ఎన్నటికి వారి మనస్సును బట్టి, వారి కోరికలు, ఉద్రేకాలను, వారి స్వచిత్తమును బట్టి వారు జీవించరు. ఎందుకనగా దేవుడు వారిలో నున్న శరీర ఆశలను, కోర్కెలను దహించివేయుచున్నాడు. ఆయనను ప్రభువుగా విధేయత చూపని మనస్సులోని ప్రతి ఆలోచనలను ఆయన దహించి వేయుచున్నాడు.

క్రీస్తు అనే ఒకే శిరస్సు ఉండులాగున మన మనస్సులో ఉన్న కోరికలను ఆయన వధించుచున్నందుకు నేను సంతోషించుచున్నాను. మన మనస్సులోని కోరికలు వధింపబడినప్పుడు మాత్రమే దేవునితో సంపూర్తియైన ఏకత్వము కలిగియుందుము. మీలో చాలామంది మీ మనస్సులను ప్రభువునకు సమర్పించుటకు ఆయనతో ఏకత్వము కలిగియుండుటకు తీర్మానించుకొని యున్నారు. కాని మీ మనస్సు తన స్వంత ఇష్టమును అనగా దేవునికి వ్యతిరేకమైన ఆలోచనలను లేక తలంపులను ఆలోచించుటకు ప్రయత్నించును. అలాంటి సమయాల్లో నీవు నీ మనస్సుతో ఈ విధంగా చెప్పాలి, “మనస్సా నీవు నీ ఆలోచలను కట్టిపెట్టు. నేను నా తండ్రి కోరిన ప్రకారం నడుచుటకు నిశ్చయించుకున్నాను ఎందుకనగా నేను దేవుని ఆత్మ చేతను వాక్యం చేతను జీవించు చున్నాను”. దేవునితో ఐక్యతలేని స్థితిలో ఆత్మకు వచ్చేది నాశనమే తప్ప మరేమీ లేదు. మన మనస్సు చెప్పినట్లు మనము జీవించలేము. ఒకవేళ ఆవిధంగా జీవించి నట్లయితే అది మరణమునకు, నరకమునకు నడిపించును.

మన మనస్సు ప్రభువు ఆత్మతో సాన్నిత్యము కలిగి ఉండాలని ఆయన కోరు చున్నాడు. నీవు ప్రభువు యొక్క ఆత్మతోను, మనస్సుతోను బంధింపబడి దాని ద్వారా ఉన్నత స్థితికి లేపబడి నీ మనస్సులోనున్న నరకమును నిరుత్సాహమును జయించాలని దేవుడు పురికొల్పుచున్నాడు. అనగా నీకు సమస్యలు ఉండవని కాదుగాని, ఆ సమస్యల సమయంలో ప్రవర్తించవలసిన విధం తెలుసుకొనుట ద్వారా వాటిని జయించగలవు. గతంలో సమస్యల పట్ల నీవు ప్రతిస్పందించినట్లు ఇప్పుడు ప్రతిస్పందిచకపోవుటకు కారణం నీ మనస్సును, ఆలోచనలను మార్చుటకు దేవునికి అనుమతి నిచ్చుటయే. నీ మార్గములను, నీ దృక్పధమును మార్చుటకు దేవునిని అనుమతించి ఆయన వాక్యమునకు విధేయతచూపి వాక్యప్రకారం, నియమాల ప్రకారం నడుచుటకు నీ మనస్సు సిద్ధం చేసుకున్నావు.

క్రొత్త నిబంధనలోని ఒక కుంటివానిని గూర్చి నాకు జ్ఞాపకమొచ్చుచున్నది. అతను కుంటివానిగా పుట్టి నడవలేని స్థితిలో ఉన్నాడు. చాలామంది దేవుని పిల్లలు ఈ కుంటివానివలె ఉండి ఆత్మలో ఎప్పటికిని నడవలేని స్థితిలో ఉన్నారు. అయినా ఈ కుంటివాడు ఒక దినమున పేతురు, యోహానులను చూశాడు. దేవుని వాక్యం మరియు దేవుని ఆత్మ అతనిముందు నిలబడినది అని గ్రహించాడు. అప్పుడు పేతురు అతనితో **“వెండి బంగారములు నాయొద్ద లేవుగాని, నాకు**

**<u>కలిగినదే నీకిచ్చుచున్నాము. నజరేయుడైన యేసునామమున లేచి నడువుమని చెప్పి, అతని కుడిహస్తమును పట్టుకొని అతనిని లేవనెత్తెను. వెంటనే అతని పాదములు, చీలమండలు బల వరచబడి లేచి నడచుచు, గంతులువేయుచు దేవుని స్తుతించుచు వారితోకూడా ఆ దేవాల యములోనికి వెళ్ళెను''</u>** (అ.కా. 3:6-8). పేతరు అన్ని నా మములకు పైనామమైన నామమున అని వల్లించుట లేదు. **<u>నజరేయుడైన యేసుక్రీస్తు నామములో మాట్లాడు చున్నాడు.</u>**

ఒక్కమాటలో చెప్పాలంటే దేవుని వాక్యమును యేసుక్రీస్తు ఆత్మ మరియు స్వభావములో పేతురు ప్రకటించినది ఏమనగా ''కుమారుడా! నీవు ఈ నరకప్రాయమయిన స్థితిలో జన్మించియున్నావు కాని నీవు కుంటివాడవుగా ఇక ఉండవలసిన అవసరం లేదు. <u>నీ స్వంతపాదాలమీద నిలబడగలవు. పైకిలేచి మురికి, చావు, నరకం అనే చెడిపోయిన ఈ ప్రపంచము నుండి బయటకురా.</u>

దేవుని కుమారులుగా పిలువబడినవారు చాలాకాలము అవినీతిలో నడిచారు. గాని ఆ అవినీతి నుండి విడిపించుటకు దేవుడు యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపుట ద్వారా మనము అవినీతి నుండి లేప బడవలెనని దేవుడు కోరుచున్నాడు. ఈ దినములలో అదే జరుగుచున్నది. దేవుని ప్రజలైన కొంతమంది ఆత్మలో అభివృద్ధి చెందుచున్నారు. సంవత్సరముల తరబడి మన మనస్సులను దోచుకొనిన ఆలోచనలో నుండి పైకి లేచుటకు ప్రారంభించుచున్నాము.

దేవుడు మన తరములతోను మరియు మన మనస్సాక్షితోను మాట్లాడుచున్నాడు. మన మనస్సుకు కాన్షస్,సబ్ కాన్షస్ అనేవి రెండున్నవని ఆయన చూపించియున్నాడు. బాల్యదశ నుండి ప్రస్తుతమున్న కౌమార దశ వరకు ఏ విధంగా ఉన్నామో ఆయనకు తెలుసు. ఈ కాలములో మనము చాలా విషయాలు నేర్చుకొని అనుభవ పూర్వకముగా తెలుసుకొని ఉంటా ము. మనమందరము ఇతరులకంటే ఎక్కువగా ఎన్నో విషయాలలో అనగా భయము మనలను ఆవరించిన స్థితిని మనము అనుభవించాము. ఇవన్నియు మన మనస్సులో సమాధియైన స్థితిలో ఉండినను దేవుడు ఆయన ఆత్మద్వారాను ఆయన వాక్యము ద్వారాను వాటిని బయటకు పారద్రోలుచున్నాడు. మనలో ఆయన చేస్తున్న కార్యములను బట్టి మరియు ఆయనలో ఉండుటకు మనలను తీసుకొని వస్తున్న విధానమును బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నారు.

ప్రభువు ఏనుగును గూర్చిన సూత్రమును నాకు ఇచ్చియున్నాడు. ఏనుగు చిన్నపిల్లగా ఉన్నప్పుడు ఎవరైనా దాని కాలును ఒక త్రాడుకు కట్టి ఉంచుతారు. అలాగు చేయుట ద్వారా వెళ్ళిపోవుటకు స్వేచ్ఛలేదు అనే విషయం దానికి అర్ధమగును. కాలక్రమంలో ఆ ఏనుగు భారీ శరీరము కలిగినదానిగా వృద్ధి చెందును. అది వదిలివెళ్ళకుండా తాడు దానిని ఏవిధముగాను ఆపలేదు. గాని ఏనుగుకు ఆవిషయం తెలియదు. ఏనుగును వెళ్ళకుండా చేసినది త్రాడు కాదుగాని కట్టబడి ఉన్నాను అనే ఆలోచన. ఏనుగుకు బాల్యంలో నేర్పబడిన దానిని బట్టి అది అక్కడే ఉన్నది. ఏనుగుకంటే త్రాడు బలమైనది అన్న విషయం దాని మనస్సులో నాటుకొనియున్న కారణమున ఏనుగుకు జీవితంలో త్రాడు విధించిన పరిధిని దాటి బయటకు వెళ్ళదు.

ఈ ఏనుగు వలెనే దేవుని ప్రజలు కూడా ఉంటున్నారు. పరిశుద్ధాత్మ దర్శనము ద్వారా సర్వజ్ఞానముతో కూడిన అవగాహన మరియు క్రీస్తు ద్వారా బలమును, అధికారమును వారు పొందినప్పటికి, ఆ ఏనుగువలె వారి మనస్సులో ఉంచబడిన ఆలోచనల పరిమితిని బట్టి దేవుడు వారిని యే విధంగాను ఉపయోగించుకోలేక పోవుచున్నాడు. ఏనుగు కాలికి ఉంచబడిన చిన్న త్రాడువలె భయము, అనుమానము, అవిశ్వాసము, నిరుత్సాహము, దిగులు మరియు వారి మనస్సు లో దాగియున్న అనేక ఇతరవిషయములు క్రీస్తులో వారు సంపూర్ణంగా ఎదుగకుండా చేస్తున్నాయి.

పైన చెప్పబడిన విషయాలు (దేవుని ఆత్మకు, ఆయన వాక్యమునకు

సంబంధించని విషయాలు) బాల్యము నుండి మన మనస్సులలో నాటబడి ఇంకనూ అనేక స్థాయిలలో మనము వాటి చేత బంధించబడుచూ ఉన్నాము.

మనలను బంధించేవాటి యొక్క మూలములలోనికి దేవుడు వెళ్ళు చున్నాడు అని మీకు తెలియు చేయుచున్నాను. మన మనస్సు మూలాలలోనికి దేవుడు వెళ్ళి అక్కడ ఉన్నవాటిని పెరికివేయుచున్నాడు. వాటిని ఆయన దహించివేయుట వల్ల మనము లేచి పరిమితులులేని లోకములోనికి ఎక్కి వెళ్ళుదుము.

ఆ ఏనుగుకు ఏదైతే నేర్పించ బడిందో ఆ ఆలోచన మాత్రమే ఆ ఏనుగును కట్టి ఉంచినది. మూగదాని వలె ఆ ఏనుగు ఉంది అనే విషయాన్ని నీవు గ్రహించలేదా? ఆ ఏనుగు ఈ లోకములో అన్నివిధాల బలము, శక్తి కలిగియున్నది. మరియు కాలు ఒక్క విదిలింపుతో బలమైన ఆ త్రాడు (బలమైన గొలుసు కూడా) తెగిపోయి అది స్వేచ్ఛను పొందవచ్చు. కాని దాని మనస్సులో ఉంచబడిన ఆలోచన దానిని కదలకుండా చేసినది. దేవుడు మనకొరకు సృష్టించబడిన దాని సంపూర్ణతను పొందకుండా, దేవుడు కోరిన ఆయన స్వరూపాన్ని సంతరించుకోకుండా మన మనస్సులో నాటుకొని ఉన్న ఆలోచనలు మనకు అడ్డు పడుచున్నవి. 2 కొరింథీ 10:4-5 వరకు దేవుని వాక్యము ఈ విధంగా చెప్పుచున్నది. **''మా యుద్ధోపకరణములు నరీరసంబంధమైనవి కాదుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయు జాలినంత బలముకలవై యున్నవి. వేంము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును వడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరవట్టెను''.** మనము మన పరిస్థితులను బట్టి దేవుడు ఏదో చెయ్యాలని ఎదురుచూచుచున్నాము కాని దేవుడు మన పరిస్థితుల నుండి పైకి లేవాలని ఆయన కనిపెట్టుచున్నాడు ఎందుకు? కారణం మనలో మార్పు వచ్చినప్పుడు మనకు ఆ స్థితి వచ్చును. మరియు మన మనస్సులోని ఆలోచనలను పారద్రోలి పరిస్థితుల మధ్య మనలను బంధించి వాటినన్నిటిని పారద్రోలుటకు మనము ఆయనను అనుమతించాలని కనిపెట్టుచున్నాడు. ఈ దినమున ప్రభువు చెప్పుచున్నది యేమిటి అనగా హెబ్రి పత్రికలో చెప్పబడినట్లుగా **ప్రతి భారమును, నుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్ట మంటున్నాడు.** ఈ విషయాన్ని మనలో ప్రతి ఒక్కరితోను ఆయన చెప్పుచు న్నాడు. హెబ్రి 12:1 **''ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడా ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదుము''.** దేవునిలో జీవమును కలిగించు ప్రయాణమార్గము నుండి తొలగించు ప్రతివిధమైన ఆలోచనను ప్రక్కనపెట్టాలి. యోహాను 10:10 లో యేసు ఈ విధంగా చెప్పియున్నాడు. మనకు **జీవము** కలుగుట కొరకు, అది **సమృద్ధిగా కలుగుట కొరకు** ఆయన వచ్చి యున్నాడు.

**''జీవము''** అనగా మరణమునకు వ్యతిరేక పదము అని మనకు తెలుసు. జీవము అను మాట నరకమునకు పూర్తిగా వ్యతిరేకమైనది. మీ మనస్సులో నెమ్మది కలిగియున్నట్లయితే నీవు పూర్తి జీవమును కలిగియుంటావు. నీ మనస్సులో నెమ్మది లేకున్నట్లయితే నీ మనస్సు నరకమును అనుభవించును. మనము బాహ్య విషయాలను చూచినప్పుడు సమస్యలలో చిక్కుకుంటాము. అది మన కుటుంబ సభ్యులతో కావచ్చు, తోటి ఉద్యోగస్తులతో కావచ్చు లేదా నీ స్నేహితులతో కావచ్చు. ఈ లాంటి పరిస్థితులలో దేవుని నుండి వినడానికి బదులు సమస్యలలో జీవిస్తూ నెమ్మదిని కోల్పోయి మనస్సులో నరకాన్ని అనుభవిస్తాము.

దేవుడు ఉన్నచోటునకు మనము వెళ్ళాలని ఆయన కోరుచున్నాడు. లూకా 17:20-21. **''దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన- దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా**

**ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది. గనుక ఇదిగో ఇక్కడను, అదిగో అక్కడను అని చెప్ప వీలువడదని వారికి ఉత్తర మిచ్చెను".** రోమా 14:7లో **"దేవుని రాజ్యము భోజనము, పానము కాదుగాని నీతియు, సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది"** 1కొరింథి 4:20 **''దేవుని రాజ్యము మాటతోకాదు శక్తితోనే యున్నది".**

ఈ దినము మనము ప్రభువు యొద్దకు వెళ్ళాలి. పరిస్థితుల బాహ్యారూపమును బట్టి బంధింపబడకూదని దేవుడు కోరుచున్నాడు. మనలను క్లిష్టపరిస్థితులలోనికి నెట్టే ఆలోచనలను జయించి పరిశుద్ధాత్మలోని ఆనందమును, నెమ్మదిని మరియు నీతిని పొందుకోవడానికి పరిస్థితులకు పైగా ఉండాలని దేవుడు కోరుచున్నాడు. ఆయన శక్తిలో ఎదుగునిమిత్తము ఆయనతో సంభాషించాలి. మన మందరము మన జీవితములో వేరు వేరు పరిస్థితుల్లో బాహ్యారూపమును బట్టి చిక్కుబడి యున్నాము. మన శరీరములను మనస్సులను మరియు పరిస్థితులను సజీవముగా ఆయనకు సమర్పించాలని దేవుడు కోరుచున్నాడు. దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మ ద్వారా మనలో గొప్ప మార్పును కలుగజేయుటకు ఆయనను అనుమతించవలెను. ఆయనవలె ఉండని ప్రతి పరిస్థితిని మార్చుటకు ఆయనను అనుమతించిన కొలది మన జీవితములలో గొప్ప మార్పును మనము చూడగలము.

సహజసిద్ధంగా పరిష్కారము దొరకని బలమైన నరకప్రాయ పరిస్థితులలో నా తండ్రి నన్ను ఉంచాడు. కొన్నిసార్లు మనము ఎదుర్కొన్న పరిస్థితిని కొన్నిదినాలు భరించగలము. కాని సమయము గడిచేకొలదీ కనుచూపుమేరలో పరిష్కారము దొరకని స్థితిలో కంగారు, భయము అలుముకొని, అనుమానము మరియు అవిశ్వాసము చోటు చేసుకుని మన నడకలో తూలిపోతుంటాము. చాలాసార్లు దేవుని సమయము మన సమయముకన్నా ప్రత్యేకమైనదని మరిచిపోతుంటాము. దేవుడు ఆయన మధుర సమయములలో స్పందిస్తాడు. గాని ఆయన ఆలస్యం మాత్రం ఎప్పుడూ చేయడు. నీవు నీ సమస్యకు పరిష్కారము తప్పక రావాలి అనుకొనే సమయంలో అది రాకపోవుటను నీవు ఎప్పుడైనా గ్రహించావా? నీకు నిజమైన అవసరత ఉన్నప్పుడు జవాబు తప్పక వచ్చును. దేవుడు ఆలస్యం చేయడు. దృశ్యసంబంధమైన పరిస్థితుల నుండి బయటకు వచ్చి దేవుని విశ్రాంతిలో ప్రవేశించినప్పుడు నీ సమస్యలు నీవు ఇంతకుముందు అనుకున్నంతటి క్లిష్టమైనవి కావు అని నీవు గ్రహించగలవు. నేనెందుకు తొందర పడ్డాను అని, మరియు నాలో నేను దేవునిపై విశ్వాసముంచి ఆయనమీద ఎందుకు ఆధారపడలేకపోయాను అని విచారిస్తావు. నీ మనస్సు తిరిగి లోక సంబంధమైన ఆలోచనల వైపుకు తిరిగినప్పుడు నీ మనస్సు నరకమును అనుభవించును. నీవు వాక్యమునుండి, ఆత్మీయ స్థితినుండి బయటకు వెళ్ళినట్లయితే నీవు విత్తినదానిని బట్టి కోత కోయుదువు అనే సూత్రాన్ని బట్టి జరుగును. అవినీతిని నీవు విత్తినట్లయితే అవినీతిని కోయుదువు. నీ మనస్సును మలినము చేసే ఆలోచనను నీతో నేను మాట్లాడవచ్చు. మన మనస్సులను మలినము చేసే ఆలోచనలు మనము కలిగి యున్నాము మరియు మనము విత్తువారమై ఉన్నాము. మనము శరీరము కొరకు విత్తుచున్నామా? లేక ఆత్మ కొరకు విత్తుచున్నామా? ఇవి అన్నియు మన మనస్సులోనే చోటు చేసుకుంటాయి.

నీ సమస్యలన్నీ నీకు బయట ఉన్నవి కావు. గాని చూచుటకు అవి సహజసిద్ధమైనవిగాను, నీ తలంపులలో కూడా అవి మనకు సంబంధం లేనివిగాను ఉండునుగాని నీ పరిస్థితులను నీవు చూచే విధానములోనే అసలు సమస్య దాగిఉండును. అనగా సమస్య నీ మనస్సులోనే ఉన్నది. నీకు క్లిష్ట పరిస్థితులు లేవు అని నేను చెప్పుట లేదు. గాని ఒక ప్రత్యేకమైన కారణముతో దేవుడు వాటిని నీ మార్గములోనికి అనుమతించుచున్నాడు. నీ చుట్టూ ఏమి జరుగుచున్ననూ, నీవు ఆత్మలో స్థిరముగా ఉండి వాక్యముపై ఆధారపడవలెనను సత్యమును నీకు బోధించవలెనని దేవుడు ప్రయత్నిం

చుచున్నాడు. మన జీవితంలో కగిలిన పరిస్థితులను ఉపయోగించి దేవుడు మనలను, మన బలమును మరియు లోక సంబంధమైన తర్జన, భర్జన చేయక ఆయన ఆత్మలో నడుచుట మరియు ఆయనపై ఆధారపడుట నేర్పించాలని ప్రయత్నించుచున్నాడు. సామెతలు 14:12 మరియు 16:25 **"ఒకని యెదుట సరియైనదిగా కనపడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవ తీయును".**

సమస్య ఏమిటంటే మనము చేసే ప్రతిపని మన స్వశక్తితోను, మనము అనుకున్న విధానములోను, లేక మనకు కావలసిన విధంగాను చేస్తూ ఉంటాము. అయితే దేవుడు మనలో ఉన్న అటువంటి మనస్సును మరియు మనము చేసే విధానమును మన నుండి తీసివేయుచున్నాడు. మనము మన నియంత్రణలో లేనివిధంగా ఆయన మనలను విరగ్గొట్టి, అటువంటి విరిగినస్థితిలో మన జీవితంలో ప్రతిభాగమును స్వాధీనం చేసుకొని ఆయన ప్రభువుగా ఉంటాడు. మనము నడవవలసిన మార్గంలో మనలను నడిపిస్తూ దారి చూపుచూ మనము దేవుని ఆధీనములో ఉండటం మంచిది అనే సత్యమును నేర్చుకొంటాము.

మన జీవితములో ఇప్పటి వరకు దేవుని వెనుకస్థానంలో కూర్చుండబెట్టి మనము అనుకున్న విధానములో మన జీవితాన్ని నడిపించుకున్నాము. అయితే ఇప్పుడు ఆ స్థానాన్ని దేవుడు తీసుకుని నీ జీవితాన్ని ఆయనే నడిపించబోతున్నాడు. మన యింటిలో ఆయన పరిపాలన చేయాలని ఆశిస్తున్నాడు. క్రీస్తు మన జీవితాలలో ప్రభువుగా ఉండి, ఆయన మీద మనము ఆధారపడాలని ఆయన ఆశిస్తున్నాడు.

నేనొక ఉదాహరణను ఇవ్వాలని ఆశపడుచున్నాను. మనము చిన్నపిల్లలుగా ఉండినప్పుడు మన తల్లిదండ్రులమీద ఆధారపడతాము. తర్వాత మనము చక్కగా మాట్లాడగలిగే స్థితికి యెదుగుతాము. యౌవ్వనదశలో మనకు అన్నీ తెలుసు అనే భావన కలిగి ఉంటాము. తిరుగుబాటుచేసి గృహమును వదులుటకు కూడా ఇష్టపడతాము. యౌవ్వనదశలో గర్వము, స్వభిమానము జీవితాలను ప్రభావితం చేయును. దేవుడు ఆయన సమయములో వచ్చి నీ విషయంలో కలుగజేసుకుని నీవు తిరిగి బాలుని వలె మార్చబడునట్లు నిన్ను దీనునిగా చేయును.

ఏదేను తోటలో ఆదాము తన నిర్ణయమును ఎన్నుకున్నాడు. దేవునిమీద ఇక ఎన్నటికిని ఆధారపడ నవసరము లేని స్థానమునకు ఆదాము వచ్చాడు. ఆదాము తన ఇష్టమును నెరవేర్చాలని అనుకున్నాడు. స్వంత నిర్ణయమును చేయాలని అనుకున్నాడు. తన స్వశక్తితో పనులు చేయాలని అనుకున్నాడు. దేవుడు రెండింటి మధ్య మన నిర్ణయమును ఎన్నుకొనుటకు అవకాశము ఇస్తాడు. మరియు ప్రతి సందర్భములోను మనము జీవమును మరియు మరణమునకు మధ్య మన నిర్ణయమును ఎన్నుకొంటాము. మన తలంపులలోను, మాటలలోను, క్రియలలోను జీవమును లేక మరణమును ఎన్నుకొంటాము. సమస్య ఏమిటంటే మనకు తెలిసిన అన్ని విషయాలలోను మరణమును గూర్చి లేక వ్యతిరేక ఆలోచనలను గూర్చే ఎక్కువ తలుస్తూ ఉంటాము. చివరకు దానినుండి బయటకు ఎలా వెళ్ళాలో తెలియని స్థితికి వస్తాము.

నేను నా మనస్సును మార్పు చేయుటకు దేవునిని అనుమతించే వరకూ సంవత్సరముల తరబడి వ్యతిరేక ఆలోచనలోనే జీవించాను. అది మాత్రమే నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేను మరణమును ఎన్నుకోగలను. కాని ఆయనలో నుండే అధికమైన జీవమును కోరుకొను చున్నాను. ఆయనలో దొరికే శాంతిని మరియు ఆనందమును ఇష్టపడు చున్నాను. ఒకవేళ ఎప్పుడైనా దానిని పోగొట్టుకొనుచున్నాను అని అనిపిస్తే వెంటనే దేవునితో సంభాషిస్తాను. నేను దేనివిషయమైనా కలత చెందు చున్నట్లయితే, దేవుని దగ్గరకు వెళ్ళి విడుదల పొందు సమయం ఆసన్నమైనదని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. కలత చెందుట అనేది దుష్టశత్రువుగా ఉండి మనస్సులో స్థానం ఏర్పరచుకొనును. కలత అనేది మెదడులో రోగమును కలుగజేయును. ఆలోచనలు అనేవి

నిరవధికంగా మన మనస్సుగుండా బయటకు వెళ్ళును. ఆలోచనలు మనస్సును వ్యాధిగ్రస్తం చేసి నిన్ను కలత చెందించును. మనస్సును వదలని ఆలోచన ఎవరికైనా వచ్చిన దాన్ని నాలుగు దినములు ఒకే ఆలోచనతో పోరాడిననూ అది మనలను వదిలినట్లుగా ఉండదు. కావున భూమి అనే నీ మనస్సుపై దేవుడు సంచరిస్తూ నీ మనస్సును మార్పు చేయుటకు ప్రయత్నిస్తూ నిన్ను విడుదల చేయాలని కోరుచున్నాడు.

ప్రస్తుతము జరిగే కొన్ని విషయములను గూర్చి తెలుసుకొని చురుకుగా ఉండే అవసరం ఉన్నది. ప్రపంచములో కొంతమంది మృగరూపమును గూర్చి సంభాషించుచున్నారు. వారు మృగమును ఆరాధించుటయందు నిలిచి యుంటారు. వారు శరీరసంబంధులును, వారు వారి మనస్సును ఆరాధించేవారుగాను, స్వచిత్తమును ఆరాధించేవారుగా ఉంటారు. మరోవిధంగా ఈ దినములలో దేవునితో పట్టబడేవారు కొందరు మాత్రమే ఉంటారు అని దేవుడు చెప్పుచున్నాడు. దేవునితో పట్టబడుట కొరకు ఈ దినమే సరియైనది. ఈ భూమిపై ఒక క్రొత్తదినం ఉదయిస్తున్నది. నీ ఆలోచనలను అదుపు చేయుటకు ప్రభువును అనుమతించిట్లయితే నీవు యెహోషువ వలె ఉండెదవు.

యెహోషువ 3వ అధ్యాయమునకు మిమ్మును తీసుకొని వెళతాను. లేఖనములలో మూడు అనగా పునరుత్థానము లేక జీవము. ఇశ్రాయేలీయులు 40 సం॥లు అరణ్యములో నడిచారు అని మనకు తెలియును. కాని చిన్నవారు లేక క్రొత్త తరంవారు వాగ్దాన ప్రదేశమును చేరారు అని గమనించాలి. దేవుడు విడుదల కలిగించినప్పుడు ఐగుప్తు నుండి బయటకు వచ్చిన వృద్ధులు, బలవ్మైనవారు ఎవ్వరూ వాగ్దాన దేశములో ప్రవేశించలేదు. 1కొరింధి 15:50 నందు ఈలాగు చెప్పబడింది. **<u>".... రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు. క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు".</u>**

మరొక మాటలో ఈ లోక సంబంధమైన మనస్సు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరదు. ఈజిప్టు లేక ఈలోక బానిసత్వము నుండి దేవుడు వారిని విడిపించినాడు, గాని ఐగుప్తులో పెరిగి మరియు వారి యౌవ్వన జీవితమంతా ఐగుప్తును గూర్చి తెలియునివారు ఇంకనూ ఈలోక సంబంధమైన మనస్సుతో ఉండుటకు ఎన్నుకున్నారు. ప్రతిదినము దేవుడు ఇచ్చే మన్నా (దేవుని వాక్కు మరియు ఆత్మ)తో వారికి ఏమాత్రమూ పనిలేదు. ప్రతిదినము దేవుడు వారికి తాజా మన్నాను (జీవాహారము) కురిపించాడు. దేవుడు రొట్టెను ఆయన రొట్టెల కొలిమిలో పెట్టి, కాల్చి ప్రతిఉదయం వారిపై కురిపించాడు గాని వారికి అది అక్కరలేదు.

ఈ దినములలో చాలామంది క్రైస్తవులు నిలువ ఉంచిన రొట్టెలను తినుచున్నారు. సంవత్సరముల తరబడి నిలువ ఉంచిన ఆహారమును తినుచున్నారు. మనము దేవుని వాక్యమనే ఆహారమును గూర్చి మాట్లాడుకొనుచున్నాము. వారు దానిని నిలువ ఉండనిచ్చి దానిలో జీవముగాని, బలమైన పదార్థముగాని లేకుండా చేసినారు. అది నిలువ ఉండుటకు కారణం వారిలో చాలామంది బోధించినదే మరలామరలా బోధించుచున్నారు. వారు బోధించిన పాతబడిన దానిలో జీవము ఎండిపోయినది. సబ్బాతు దినమునకు (అనగా దేవుని ఆరాధించుట దినమునకు) మాత్రం కాక మిగిలిన దినములలో మన్నాను దాచుకొని మరుసటి దినము తినుటకు దేవుడు ఇశ్రాయేలీయులను అనుమతించలేదు. కారణం? దేవుడు వారిని ప్రతిదినం తాజాగా దొరికే మన్నాతో (వాక్యంతో) పాలు పొందాలని దేవుడు ఆశించాడు. ఆలాగున కాక ఎవరైనా, ఎప్పుడైనా నిన్నటి మన్నాను భుజించుటకు సిద్ధపడితే అది కుళ్ళి ఎండిపోయి దానిలోని జీవము కోల్పోయినదై ఉండేది. అయినా ఇశ్రాయేలీయులు తాజాగా దేవుడిచ్చే ఆహారమును దేవుని వాక్యమును ప్రతిదినం కలిగియుండుటకు ఇష్టపడలేదు. వారు లోకసంబంధమైన మనస్సుతో ఉండి, పూర్వపు విషయముల యందు ఆసక్తి

చూపియున్నారు. అనగా వారి ఐగుప్తు జీవితములో పంచేంద్రియముల ద్వారా కలిగిన అనుభవము కొరకు ఆశ కలిగియున్నారు. విశ్వాసము ద్వారా కాక, దృష్టి ద్వారానే జీవించాలని ఆశ పడియున్నారు. దేవుడు వారికి దయచేసిన వాటిపట్ల కృతజ్ఞత చూపుచు ఆరాధన చేయుటకు బదులు వారు సణుగుకొనుచు ఫిర్యాదులు చేయుచూ ఉండిరి.

సణుగుకొనుట మరియు ఫిర్యాదులు చేయుట అనేది నిన్ను నాశనము చేయును. నీవు సణుగుకొని, ఫిర్యాదు చేసినంత కాలము నీ సమస్యలు యేమాత్రమూ మారవు. నీ సమస్య ఎక్కడికి వెళ్ళదు. మరియు సణుగుడు, ఫిర్యాదుల వల్ల నీకు నీవే నరకాన్ని సృష్టించుకొనుచున్నావు. నరకమును సృష్టించేది దేవుడు కాదు. గాని నీ మనస్సు స్థితిని బట్టి అది నీ మనస్సులోనే సృష్టించబడుచున్నది. పరలోకము గాని, నరకమును గాని మన మనస్సులో మనమే సృష్టించుకొనుచున్నాము. నీ ఆలోచనలను దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మ అనే జీవాహారముతో పోషించుకొనుచున్నట్లయితే నీవు పరలోకమును సృజించుకొని దేవుని సమాధానమును నీ మనస్సునందు అనుభవించగలవు. అలాగున కాక దేవుని వాక్యమునకు దేవుని ఆత్మకు వ్యతిరేకమైన ఆలోచనలతో నీ మనస్సు పోషించుకుంటున్నట్లయితే నీవు మరణమును ఆహ్వానిస్తూ ఒక నరకం వెంబడి మరియొక నరకమును శీఘ్రముగా సృష్టించుకొనగలవు.

పరిశుద్ధులారా! మీరు ఎన్ను కొనుటకు ఒక వెసులుబాటు ఉన్నది. దేవుని వాక్యమును పట్టుకొనుటకు ప్రారంభిస్తారా? దానిమీద ఆధారపడతారా? దానివలె అగుదురా? ఇశ్రాయేలీయులు దేవుని వాక్యమును భుజించుటకు ఇష్టపడలేదు కారణం ఒకవేళ భుజించుట ప్రారంభిస్తే వారి జీవితం మార్చుకోవాల్సి ఉంటుంది. అలా మార్చుకున్నప్పుడు వారు దేవుని పోలికను కలిగి దేవునివంటి ఆలోచనలను కలిగిఉంటారు. నీవు నిజముగా దేవుడు నీకు చెప్పేదానిని గ్రహించగలిగినట్లయితే, ఆయన వాక్యంమీద ఆధారపడగలిగినట్లయితే ఆయన వాక్యంవలె మారినట్లయితే అప్పుడు మాత్రమే దేవునివలె ఆలోచించగలవు. దేవునివలె మాట్లాడగలవు. మరియు దేవునివలె కార్యములు చేయగలవు. నీవు ఆయన స్వభావమును కలిగిఉందువు.

అటువంటి అనుభవమును ఇశ్రాయేలీయులు కావాలని కోరుకోలేదు. ఈ దినములలో విచారకరమైన విషయమేమిటంటే , చాలామంది క్రైస్తవులు కూడా ఇటువంటి అనుభవమును కోరుకొనుట లేదు ఎందుకు? కారణమేమిటంటే వారు క్రీస్తులోనికి వచ్చినట్లయితే వారి జీవితవిషయములను నియంత్రించుకొనుటకు దేవునిని అనుమతించాలి. జీవితం మార్చుకోవాలి. దేవుని యెడల ఆయన వాక్యం యెడల హృదయస్థితి మరియు ఇశ్రాయేలీయుల యొక్క మనఃస్థితిని బట్టి యెహోషువ మరియు కాలేబు కాక వారిలో ఉన్న పెద్దవారైన ఇశ్రాయేలీయులందరు చనిపోవు వరకు 40 సంII లు అరణ్యములో గడిపిరి. వారు ఎంతటి గొప్పవారైనను దేవుడు వాగ్దానము చేసిన దేశములో ప్రవేశించుట గాని మరియు స్వాధీనము చేసుకొనుట గాని చేయలేకపోయిరి.

ఇది ప్రస్తుత దినములలో కూడా తిరిగి జరుగుచున్నది. దీనిలో జీవితమును ప్రారంభించినవారు అనేకమంది ఉన్నారు గాని ప్రస్తుతం వారు మరణిస్తూ లేక అరణ్యములో చనిపోవుచు ఉన్నారు. దేవుని రాజ్యంలో వారు నిజంగా ప్రవేశించలేరు. దేవుని రాజ్యములో ప్రవేశించుట అనగా ఏమిటి? దేవుని రాజ్యం **నీతి** (అనగా సరియైన ఆలోచన/ క్రీస్తు మనస్సు) **సమాధానము (ఆత్మీయ మనస్సు గల వారికి అది జీవము మరియు దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, తలంపులకును కావలి యుండును.** ) మరియు **పరిశుద్ధాత్మయందలి ఆనందము (మీ విశ్వాసమునకు ఫలమును అనగా ఆత్మ రక్షణను పొందుచు, చెప్పనశక్యమును ,మహిమాయుక్తమునైన సంతోషము గలవారై ఆనందించుచున్నారు) యున్నది.** మనము దేవుని

రాజ్యమును కలిగియుండాలంటే అన్ని సమయములలోను దానిలో ఎలా నిలిచిఉండాలి అనేది నేర్చుకోవాలి. దేవుని రాజ్యమును గురించి మాట్లాడుట, చదువుట మరియు దానిలో ఒకసారి ప్రవేశించి మరల బ యటకు వచ్చి వేయుట కాదు దానిని ఎల్లప్పుడు కలిగియుండాలి.

ప్రకటన 3:11-13 ఈ విధముగా చెప్పుచున్నది- **<u>''నేను త్వరగా వచ్చుచున్నాను. ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్లు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము. జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్థంభముగా చేసెదను. అందులో నుండి వాడు ఇకమీదట ఎన్నటికి వెలుపలికి పోడు. మరియు నా దేవుని పేరును,</u>**( మరొక మాటలో ఆయన స్వభావమును ఇచ్చును) **<u>పరలోకములో నా దేవుని యొద్ద నుండి దిగివచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును నా క్రొత్తపేరును వానిమీద వ్రాసెదను''</u>**( క్రీస్తు వధువుగా / ఆయన స్వభావమును ధరించుకొని ప్రేమించినదానిగా ఉండి కుమారుని కనుట) **(**వారు ఈలోకములో క్రీస్తువలె ఉం డెదరు**<u>). సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక!.</u>**

యెహోషువ 3వ అధ్యాయములో ఇశ్రాయేలీయులలో చిన్నవారు / కొత్తతరమునకు చెందినవారు వాగ్ధానదేశము స్వతంత్రించుకొనుటకు వెళ్ళిరి. 1వ వచనంలో ఈవిధంగా చెప్పబడినది- **<u>"యెహోషువ వేకువనే లేచినప్పుడు అతడును, ఇశ్రాయేలీయులందరును షిత్తీము నుండి బయలుదేరి యొర్దానుకు వచ్చి దానిని దాటక మునుపు అక్కడ నిలిచిరి".</u>** ఆ స్థలము పేరు షిత్తీము. అనగా ముండ్ల స్థలము, ఒక లోయ. షిత్తీము ఈ లోకసంబంధమైన మనస్సుకు సాదృశ్యము. ఈ వాక్యము చెప్పుచున్నది ఏమిటంటే యెహోషువ మరియు ఇశ్రాయేలీయులందరు ఆత్మలో ఎదుగుట ప్రారంభించి దానిద్వారా క్రీస్తు మనసులో నడవగలిగిరి. ఈలోక సంబంధమైన మనస్సు నుండి బయటకు రాగలుగుటకు కారణం లోకసంబంధమైన మనస్సు ముండ్లను ఉత్పత్తి చేయును. లోకసంబంధమైన మనస్సులో జీవము లేదు కాబట్టి వారు దానినుండి తొలగిరి.

దేవుడు మనలను ఈ స్థితికి తీసుకొని వచ్చాడని నమ్ముచున్నాను. ఈ లోకసంబంధమైన మనసుతో జీవించడానికి మనము ఇష్టపడుట లేదు కాబట్టి షిత్తీము అనే స్థలం నుండి మనము బయటకు వచ్చాము.

యెహోషువ వేకువనే లేచెను. వేకువనే అనేమాట మనము ఇప్పుడు ఉన్న స్థితినుండి పైకి వెళ్ళడం గురించి మాట్లాడుచున్నది. ఎందుకనగా ఈ భూమిమీద ఒక క్రొత్త దినము ఉదయిస్తుంది గనుక ఈ క్రొత్తదినమును క్రీస్తు ఉదయించి ప్రభువుగా ఒక స్థానాన్ని నీలోను, నాలోను పొందాలని ఆశించుచున్నాడు. ఆయనవలె లేని ఆలోచనలను మనలో నుండి దహించివేయుటకు ఆయన కాంతిని ఈ దినము మన మనస్సులపై ప్రసరింపజేయుచున్నాడు.

సూర్యుడు మొదటిగా ప్రకాశించేది సియోనుపై. సియోను అనగా ప్రకాశవైన స్థలము మరియు సుందరమైన పరిస్థితులు కలిగిన ప్రజలే ఈ సీయోను. వారి పరిస్థితులను ప్రభువులో సుందరమైనవిగా చూడగలిగే ప్రజలే ఈ సీయోను. అన్ని సమయాలలోను మనము అలా ఉండగలమా? అలాగు చేయలేము. అనగా ప్రభువు మనలో ఇంకా కొన్ని ఆలోచనలను నియంత్రించ వలసిన అవసరత ఉంది. నీ పరిస్థితులన్నియు దేవుని యొక్క సుందరమైన స్వభావమునుబట్టి నీ జీవితంలో పనిచేయును మరియు వాటిని కొలిచినప్పుడు తలంచినప్పుడు అవి సుందరమైనవిగా గ్రహించగలవు.

మరియొకసారి యెహోషువ 3:1 యేమిచెప్పుచున్నదనగా **<u>"యెహోషువ వేకువనే లేచినప్పుడు అతడును, ఇశ్రాయేలీయులందరు షిత్తీము నుండి బయలుదేరి, యొర్దానుకు వచ్చి దానిని దాటుటకు మునుపు అక్కడ నిలిచిరి".</u>** రెండవ వచనం ఏమిచెప్పుచున్నదనగా **<u>''మూడుది నములైన తరువాత నాయకులు పాళెములో తిరుగుచు జనులకు</u>**

**ఈలాగు ఆజ్ఞాపించిరి".** మనము ముందుకు వెళ్ళకముందు మొదటి వచనాన్ని కొంచెం వివరించాలని ఆశిస్తున్నాను కారణం దేవునికి ప్రస్తుతం పైవిధంగా ఉండగలిగే ప్రజల గుంపు ఉన్నది. దేవునిలో పైకి వెళ్లడానికి ఇష్టపడే ప్రజలను పిలచుకొని వారిని ప్రత్యేక పరచియున్నాడు. చాలామంది దేవుని ప్రజలు షిత్తీములోనే ఉండుటకు ఆశించుచున్నారు. శరీరసంబంధమైన మనసు కలిగి ఆత్మానుసారముగా కాక పంచేంద్రియముల ద్వారా జీవించాలని వారు ఆశ కలిగియున్నారు. మరియు ఆ కారణముచే ఈ దినమున ప్రభువు ఆత్మచే చెప్పబడిన విషయాలను గ్రహించలేని స్థితిలో ఉన్నారు. కాని మత్తయి 13:16-17 నందు యేసు చెప్పినదేమనగా **''అయితే మీ కన్నులు చూచుచున్నవి గనుక అవి ధన్యములైనవి. మీ చెవులు వినుచున్నవి గనుక అవి ధన్యములైనవి. అనేక ప్రవక్తలును, నీతిమంతులును మీరు చూచువాటిని చూడగోరియు చూడకపోయిరి. మీరు వినువాటిని వినగోరియు వినకపో యిరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను".** దేవుడు ఆత్మలో నిన్ను పైకి లేపుటకు ఉత్తరగాలిని నీ మీదకు పంపవలసి ఉంది మరియు దేవుని అగ్ని ద్వారా నీవు వెళ్లవలసి ఉంది. ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు. (హెబ్రీ 12:29) నీలో ఆయనవలె లేనిప్రతిదానిని ఆయన దహించివేయాలి. అనగా అవి నీకు తెలిసిన పాపమయినా లేక హృదయాంతరాళములో తెలియని పాపమైనా, అది శరీరసంబంధమైనదైనా లేక ఆత్మీయసంబంధమైనదైనా లేక గడిచిన తరముల లోనున్న పాపమైనా సరే అది దహించివేయబడాలి. దేవుని నుండి ఏదియు మరుగుచేయబడదు. నీ జీవితములోని ప్రతి భాగములోనికి ఆయన అగ్నివెళ్ళి నిన్ను ఈ లోకసంబంధమైన నరకములు అనే బంధకములకు బానిసగాను, పంచేంద్రియములకు దాసునిగాను చేసిన ప్రతిదానిని, ప్రతి ఆలోచనను దహించివేయాలి ఎందుకు? నిన్ను *స్వతంత్రునిగా చేసి, లేవనెత్తి, నడిపించి, జీవింప చేసి మరియు ఆత్మలో ఆయనతో నిత్యత్వములోనికి వెళ్లడానికి!* ఒక నూతన వ్యక్తిగా ఉండగలిగే స్వేచ్ఛను ఇచ్చి ఆదిలో ఆయన తయారుచేసిన మానవుని వలె అనగా ఆదికాండము మొదటి అధ్యాయము మొదలు దేవుడు సృష్టించుకున్న మానవుని వలె, మానవుని దేవుడు ఏర్పరచుకొని తన ద్వారా క్రీస్తుఅనే దైవక్రియను నెరవేర్చి సమాధానపరచి నశించినదానిని తిరిగి సరిచేసి ఈ సృష్టి అంతటిని అనగా దృశ్యమైన మరియు అదృష్యమైనదాని విడిపించి తండ్రికి తెలియచేయుట ఆయన పనియై యున్నది.

మనము అగ్నిగుండా వచ్చాము. ఈ అగ్ని ద్వారా గాక వేరే ఏమార్గము ద్వారాను దేవుని ఆత్మలో యెదగలేము. ఈ అగ్ని ద్వారా వెళ్లుచున్నప్పుడు శ్రమలు, శోధనలు మరియు అన్నిరకాల పరిస్థితులను మనము భరించి ఆయన రక్తం, వాక్యము మరియు యేసుక్రీస్తు ఆత్మ ద్వారా జయించి ఆయన యొద్దకు చేరాలి.

కొన్ని సంవత్సరముల క్రితం నేను కొన్ని కొండలు ఎక్కియున్నాను. బండరాళ్ళు, పర్వతమును ఎక్కుచున్నప్పుడు ఆ పర్వతముపైనున్న వృక్షము నాకు అందవికారముగా కనబడినట్లు గ్రహించాను. అది వంకరలు తిరిగి ఆకారములేనిదిగా ఉన్నది. మరియు అది అన్నిరకాల పరిస్థితులను తట్టుకొని నిలిచినది. కావున చాలా బలముగా ఉండెను. తన జీవితమంతయు ఆ చెట్టు కఠినమైన వాతావరణమునకు, బలమైన గాలులకు, ఇతర క్లిష్టపరిస్థితులను అది భరించినది. ఆ పర్వతముపై దేవుడు నాతో మాట్లాడుట ప్రారంభించాడు. దేవుడు- నేను సియోనుకు పిలిచినవారు ఉత్తరగాలులను భరించవలసి యున్నది. నీలోనున్న అవినీతి అంతయు పోయేవరకు నా గాలిని మీ మీదకు విసురునట్లు చేసెదను. నీలోనున్న పొట్టు అంతయు దహించబడేవరకు నా అగ్ని మండించెదను. నీలో ఆయనవలె లేని ఆలోచనలన్నియు పొట్టునకు సాదృ

శ్యముగా నున్నవి.

పర్వతముమీద నున్న చెట్టులను చూచారా? అవి నిజంగా ఎంత బలంగా ఉన్నవో గ్రహించాను. ఈ పర్వతముమీద నున్న చెట్లు సహజముగా లోయలోనున్న చెట్లను రక్షిస్తున్నవి. పర్వతశిఖరమునున్న చెట్లు తుఫాను దాడిని ఎదుర్కోవాలి. ఆవిధమైన ప్రక్రియవలన బలముగా తయారైన పర్వతము క్రింద భాగములోను, లోయలలోను పెరిగే చెట్లను కాపాడే శక్తిని సంతరిం చుకొనును.

ఆత్మీయంగా మాట్లాడుకొని నట్లయితే ఈ సమయంలో ప్రభువు వ్యక్తులుగా ఉన్నవారు పంచేంద్రియముల ద్వారా జీవించుచున్న లోకసంబంధమైన మనసు అనే లోయలలో నివసించుచున్న వారిని పరిరక్షించే వారుగా ఉంటారు. ప్రతి వ్యక్తీ ప్రయత్నించబడి, పరీక్షించబడి మరియు ప్రభువులో నిరూపించబడి ఉంటారు. యెహోషువ 3:3 "జనులకు ఈలాగు ఆజ్ఞాపించిరి- మీరు మీ దేవుడైన యెహోవా నిబంధన మందసమును యాజకులైన లేవీయులు మోసుకొనిపోవుట చూచునపుడు మీరున్న స్థలములలో నుండి బయలుదేరి దానివెంబడి వెళ్ళవలెను. ఈ విషయము నాకు ఒక ప్రత్యేకమైనదిగా కనిపించుచున్నది. దేవుడు తన ప్రజలను ఈ భూమిమీద రాజులుగాను, యాజకులుగాను ఉండుటకు పిలిచియున్నాడు. దేవుని స్వభావమును మోయుటను ప్రారంభించినప్పుడు (అనగా దేవుని మందసము) నీవు దేవుని స్వభావమును కలిగి దానివెంబడి వెళ్ళుచున్నావని ఇతరులు గ్రహించెదరు. నీకు కలిగిన దానిని వారు పొందాలని లోయ అనే ఈలోకసంబంధమైన వారు. వారు బస చేసి కనిపెట్టిన స్థలముల నుండి తొలగించబడి మరియు నీలోనున్న క్రీస్తును వెంబడించెదరు. వారు దాని వెంబడి వెళ్ళిరి అని చెప్పబడినది.

నీవు దయను, ప్రేమను, క్షమాపణను, దయాళుత్వమును మరియు ప్రభువు సహనమును కలిగియుండుటకు ప్రారంభించి అది ఇతరులకు కనబడి భావనను పొంది, ఇతరులు దానిని అనుభవించెదరు. దేవుని రాజులను, యాజకులను, ప్రభువు మహిమను కలిగియుండుటను చూచినప్పుడు మీరున్న స్థలములో నుండి బయలుదేరి దానిని వెంబడించవలెను.

హెబ్రి 4:9-11 "కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవారు కూడా తన కార్యములను ముగించి విశ్రమించెదరు. కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండా ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము". ఇక్కడ ఒక సమూహము ఇశ్రాయేలీయులను తిరిగి నిర్మించుట అనగా దేవుని ప్రజలుగా ఉండుటను నేను చూచుచున్నాను. నేను చెప్పుచున్నది మీకు అర్థమగుచున్నదా? నేను ముందుగా చెప్పినట్లు నీవు దేవునిలో విశ్రాంతి పొందుటకు ప్రవేశించిన నీతోపాటు దేవుడు ఎన్నుకొనిన ఇతరులందరు దానిలోనికి దాటితేనేగాని నీవు సంపూర్ణమైన విశ్రాంతిని పొందలేవు. దేవుని మందసమును మనుష్యులు మోసుకొని వెళ్ళుచున్నపుడు దానికి ముందు నడుచుట మరియు ప్రజలందరు అవతల ఒడ్డునకు చేరి విశ్రాంతి తీసుకునే వరకు నిలిచియుండుట అనేది యాజకుల బాధ్యతయై యున్నది.

యెహోషువ 3:3-5 ఆంప్లిఫైడ్ బైబిల్‌నందు **"జనులకు ఈలాగు ఆజ్ఞాపించిరి. మీరు మీ దేవుడైన యెహోవా నిబంధన మందసమును యాజకులైన లేవీయులు మోసుకొనిపోవుచున్నపుడు మీరున్న స్థలములో నుండి బయలుదేరి దాని వెంబడి వెళ్ళవలెను. మీకును, దానికిని దాదాపు రెండువేల కొలమూరల ఎడముండవలెను. మీరు వెళ్ళుత్రోవ మీరింతకు ముందుగా వెళ్ళినది కాదు. మీరు దానిని గురుతు పట్టవలెను. కనుక ఆ మందసమునకు సమీపముగా మీరు నిలువరాదు. మరియు యెహోవా రేపు మీమధ్య అద్భుత కార్యములను చేయును. గనుక మిమ్మును మీరు పరిశుద్ధ**

**<u>వరచుకొనుడని జనులకు ఆజ్ఞాపించిరి”.</u>**

పైన చెప్పబడిన వచనమును వివరించాలని తలంచుచున్నాను. **“...రేపు యెహోవా మీమధ్య అద్భుత కార్యములను చేయును.** దేవుడు నా హృదయముతో చెప్పినది ఏమనగా, నా దేవాలయములోనికి ఆకస్మికముగా, మీరు ఇంతకుముందు చూడని శక్తితో వచ్చుచున్నాను” అవును, అది నిజము! దేవుని శక్తిని, అద్భుతములను మనము చూచాము. గడిచిన సంవత్సరములుగా మనము దేవునికి సాక్షులముగా ఉండి ఈ భూమిమీద ఆయన చేసిన వాటిలో (అద్భుతకార్యములలో) భాగముగా ఉండుటకు దేవుడు అనుమతించాడు. “మనము ఎవరిలో ఉన్నామో ఆయనను గట్టిగా పట్టుకొనియుంటే అది మనోహరము”.